Andhra Bhoomi DI- 19/06/15

# మెట్రో డబుల్ పరుగులు

వార్త 12లో







వాహనం తీసుకుని బయటకొచ్చామంటే చాలు. నగరంలో అడుగడుగునా ట్రాఫిక్ కష్టాలే. ఈ అవస్థలకు శాశ్వత ప్రాతిపదికన చెక్ పెట్టేందుకు సర్కారు ప్రతిపాదించిన హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టు పనులు మరింత వేగవంతంగా సాగుతున్నాయి. అంతేగాక, మూడో నెంబర్ కారిడార్‌లో నాగోల్ నుంచి మెట్టుగూడ వరకు ఇప్పటికే కారిడార్ సిద్ధమైంది. ఈ కారిడార్‌లో ఇప్పటి వరకు ఒక వైపు నుంచే మెట్రోరైలు ట్రయల్ రన్‌ను పలు దఫాలుగా విజయంతంగా పూర్తి చేసిన అధికారులు గురువారం డబుల్ లైన్లుగా, ఎగువ, దిగువ ప్రయాణం చేసే విధంగా మెట్రోరైళ్ల ట్రయల్ రన్ నిర్వహించారు. ఇది కూడా విజయవంతంగా పూర్తికావటంతో ఇక నాగోల్ టు మెట్టుగూడ వరకు మెట్రో ప్రయాణానికి సర్వం సిద్ధమైనట్టే!